Visit us @ http://epaper.suryaa.com



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

ఆదివారం, 16 జూన్ 2024 , పేజీలు : 04





# ప్రైవేట్ పాఠశాలలో పుస్తకాల దందా.



- ఒక్కో పాఠశాలకు ఒక్కో పబ్లికేషన్
- రూపాయి కూడా తగ్గించని నిర్వాహకులు
- కొన్ని పాఠశాలల్లో మొదటి విడత ఫీజు కడితేనే పుస్తకాలు అందిస్తామని పేచీ
- పుస్తకాలకే రూ.6 వేల నుంచి రూ. 10వేల వడ్డింపు.
- ఎం ఆర్ పి రేట్ కంటే అధికంగా వసూల్.

కామారెడ్డి, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ వైపు ఉన్న ఓ పాఠశాలలో ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్నాడు. గత విద్యా సంవత్సరం అదే పాఠశాలలో మూడవ తరగతి పూర్తి చేసుకున్న సదరు విద్యార్థి ఇటీవల వేసవి సెలవులు ముగిసిన పాఠశాలలు పునం: ప్రారంభం కావడంతో నాల్గవ తరగతి చదివేందుకు పాఠశాలకు వస్తున్నాడు. అయితే ఈ తరగతి చదివేందుకు కావలసిన పుస్తకాలను తమ పాఠశాలల్లోనే కొనాలని సదరు పాఠశాల నిర్వాహకులు తల్లిదండ్రులు హుకుం జారీ చేశారు. సర్లే బయట బయట కొనేకంటే పాఠశాలల్లోనే కొంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు కదా అని ఆలోచించి ఎంత అవుతుంది అని అనడంతో, ఇన్ని వేల రూపాయల వరకు పుస్తకాలకు ఖర్చు అవుతుందని, పైగా మొదటి విడత ఫీజు కడితేనే పుస్తకాలు అమ్ముతామని పేచి పెట్టడంతో సదరు విద్యార్థి తండ్రి ఇదెక్కడి ప్రైవేట్ దోపిడీ రా నాయనా అంటూ విసుక్కుపోయి చేసేది ఏమీ లేక 30 వేల రూపాయల వరకు అప్పు తీసుకొచ్చి మరీ మొదటి విడత ఫీజుతో పాటు పుస్తకాలను కొనుగోలు చేశాడు. ఇది కేవలం ఒక తండ్రికి ఎదురైన సంఘటన కాదు. ఒక పాఠశాలలో జరుగుతున్న బాగోతం కాదు ఎందరో తల్లిదండ్రులు తమ బిడ్డ భవిష్యత్తు కోసం ప్రైవేట్ పాఠశాలల భాగోతాలను వశించలేక అప్పులు చేసి మరి పుస్తకాలను కొనుగోలు చేస్తున్నారు. విద్యానగర్ కాలనీలో మరో పాఠశాలలో పుస్తకాలు కొనాలంటే మొదటి విడత ఫీజు కట్టాలని, కేవలం తెల్ల కాగితంపై పెయిడ్ అని రాసి ఇచ్చి మరో చోట పుస్తకాలను అందిస్తున్నారు. జన్మభూమి రోడ్డు దగ్గర సిరిసిల్ల రోడ్డు సమీపంలో గల మరో కార్పొరేట్ పాఠశాలల ఏకంగా సిరిసిల్ల రోడ్లోని ఎల్లమ్మ గుడి దగ్గర దుకాణం చేర్చి అమ్మకాలు జరపడంతో, ఇదేంటని అడిగితే వారికి మాకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొంటున్నారు. మరి మీ పాఠశాలకు చెందిన వివరాలు ఆ పుస్తకాల మీద ఎలా ఉన్నాయని విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తే మాకు సంబంధం లేదంటూ దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారు. ఇలా అనేక పాఠశాలలో పుస్తకాలు అమ్ముతున్నారని విద్యార్థి సంఘాలు గగ్గోలు పెట్టి విద్యా శాఖ అధికారుల దృష్టికి చేరట్లేదా అని విద్యార్థి సంఘాలు పేర్కొంటున్నాయి.

2

# రైతుల పేరిట రాజకీయమా..!

## మాజీ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నేతల వార్నింగ్

లింగంపేట్, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్

రైతుల పేరిట రాజకీయం చేయడం మాజీ ఎమ్మెల్యే సురేందర్ మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ అన్నారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోల్కంపేట్ గ్రామానికి చెందిన రైతు బండారి రాజశేఖర్ రెడ్డి పొలంలో సహకార బ్యాంకు అధికారులు జెండాలు, ఫ్లెక్సీలు పెడితే మాజీ ఎమ్మెల్యే సురేందర్ సహకార బ్యాంకు ముందు రైతులతో ధర్నాకు దిగడం సిగ్గు చేటన్నారు. బ్యాంక్ వారు వారిపని వారు చేసు కున్నారే తప్పా దీనికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదాన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రైతుల రుణాలు ఎందుకు మాఫీ చేయలేదని ఎద్దేవా చేశారు.కనీసం ఏ ఒక్క రైతుకు రిబిట్ ఇచ్చిన పాపాన పోలేదని ధ్వజమెత్తరు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 6 నెలలు కాక ముందే పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. ఆగస్టు 15 న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేస్తుందన్నారు. నిజా నిజాలు తెలుసు కోకుండ కాంగ్రెస్ ప్రభుత్వం పై నిందలు వేయడం మానుకొవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, కాంగ్రెస్ నేతలు ఎల్లమయ్య, దూరిశెట్టి అశోక్, ఫతియోద్దిన్, గులాం, ఖయ్యూం, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆకాశాన్నంటిన కూరగాయల ధరలు.. కొనలేక ప్రజల ఇక్కట్లు

బిక్కనూర్, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్:

మండలంలోని కూరగాయల మార్కెట్ లో టమాటా ధర అమాంతంగా పెరగడంతో సామాన్యులకు కూరగాయలు, టమాటా ఇక కరువే అన్నట్టుగా ధర అకాశాన్ని అంటింది. రెండు వారాల క్రితం హెూల్ సెల్ మార్కెట్ లో కిలో టమాటా పది, రూపాయలకు విక్రయించారు. ప్రస్తుతం రెండు వారాలుగా ఇంతింతై మూడింతలైనట్లు రోజు రోజుగా అమాంతంగా కేజీ వంద రూపాయల వరకు పెరుగుతోంది. పేదలు కూరగాయలలో టమాటా ప్రతి ఇంట్లో ఖచ్చితంగా ఉంచుతారు. ప్రస్తుతం కూరగాయలు కొనలేక, తినలేక పోతున్నామని మద్యతరగతి కుటుంబాల వారు వాపోతున్నారు. ఇలాగైతే కూరగాయలకు బైబై చెప్పేసి, ప్రస్తుతం పప్పుల కూరనే వండుకుంటున్నామని మార్కెట్ లో మహిళలు తెలిపారు. దింతో పాటు ఉల్లి ధర గట్టెక్కింది. కిలో ఉల్లిగడ్డ ప్రస్తుతం యాబై రూపాయలకు చేరింది. వంకాయ నలభై, బెండకాయ అరువై, పచ్చిమిర్చి ఎనబై, ఆకు కూరల ధరలు కూడా పెరగడం, ప్రస్తుతం కూరగాయల ధరలు పై విధంగా పెరుగుతున్నాయి. వర్షాలు లేకపోవడంతో పాటు ఎండల తీవ్రత కారణంగా టమాట పంట ఆశించిన మేర పండకపోవడంతో ఎటు కూరగాయల రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఏది ఏమైనా ఎటు కూరగాయల రైతులు కూరగాయలు పండక, వినియోగదారులు ధరలను చూసి కొనలేక సతమతమవుతున్నారు.



# ప్రైవేట్లో పుస్తకాల దందా...!!!

( మొదటి పేజీ తరువాయి )

### అనుమతులు లేకుండా విక్రయాలు

జిల్లాలో ప్రవేట్ పుస్తకాల దందా హిస్తరీన కొనసాగుతుంది. పుస్తకాలను అమ్మ వద్దని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. అయినా తమను ఎవరు అడ్డుకునేదని, ఇష్ట రీతిన పుస్తకాలు విక్రయాలు చేస్తున్నారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం అనుమతులు, ధ్రువీకరణ పత్రాలు లేకుండానే పుస్తకాలు విక్రయించడం గమనార్హం. పుస్తకాలు నోట్బుక్స్, డైరీలు వివిధ కంపెనీల పబ్లికేషన్ లు తమ పాఠశాల పేరుతో ముద్రించి వాటిని విద్యార్థులకు అమ్మేస్తున్నారు. అంతే కాక పాఠశాలలో ఇచ్చే పుస్తకాలను, నోట్బుక్లను మాత్రమే తీసుకోవాలని హుకుం జారీ చేస్తున్నారు. ఒక పుస్తకాలే కాదు స్కూల్ యూనిఫామ్ సైతం అక్కడే అమ్మకాలు జరుపుతున్నారు. పుస్తకాలపై ఏంఆర్పీ ధర లో 60% మాత్రమే తీసుకోవాల్సి ఉండగా, ఎమ్మార్పీపై ధరలకే అమ్మకాలు జరుపుతున్నారు. దీంతో కేవలం పుస్తకాలే 6 నుంచి పదివేల ఖర్చు అవుతుందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

### కుప్పలు తిప్పలుగా పుస్తకాలను గుర్తిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

జిల్లాలో ప్రవేట్ పాఠశాలలో కుప్పలు తెప్పలుగా పుస్తకాలు బహిరంగంగానే అమ్మకాలు జరుపుతున్నారు. అలాంటి పాఠశాలల దోపిడిపై ఒకవేళ ఫిర్యాదు చేస్తే ఎక్కడ మా పిల్లలు ఇబ్బందులు కలిగిస్తారోనని తల్లిదండ్రులు విద్యార్థి సంఘ నాయకుల దృష్టికి తీసుకెళ్తున్నారు. దీంతో వారు పాఠశాలలను పరిశీలిస్తే గుట్టలుగా పుస్తకాలు దొరుకుతున్నాయి. వాటిని విద్యాధికారుల దృష్టికి తీసుకుపోతే చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. చర్యలకు మాత్రం దిగడం లేదని విద్యార్థి సంఘ నాయకులు పేర్కొంటున్నారు. ధనర్జనే ధ్యేయంగా ప్రవేట్ పాఠశాల యజమాన్యాలు ఇష్టరీతినా పుస్తకాలు, నోట్బుక్కుల విక్రయాలు చేస్తున్నారు. ఇప్పటికైనా విద్య శాఖ అధికారులు మేల్కొని చర్యలు పూనుకోవాలని, అప్పుడే ఈ దందాకు చెక్కు పెట్టొచ్చని వాదనలు విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘం నాయకులు నుంచి వినిపిస్తుంది.

# నిద్రమత్తులో ఔషధ శాఖ అధికారులు...

- మెడికల్ షాప్ లపై అజమాయిషి కరువు
- ఫార్మసిస్టులు లేకుండానే కొనసాగింపు.
- తూతూ మంత్రంగా డ్రగ్ కంట్రోలర్ తనిఖీలు
- పట్టించుకోని వైద్యశాఖ



కామారెడ్డి, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్

మనిషి మనుగడకు ఆరోగ్యం మైన జీవితం అతి ముఖ్యం. కాస్త తలనొప్పి అనిపించిన దగ్గర్లోని మెడికల్ షాపులోకి పరిగెడతారు. ఇదే అదనంగా మెడికల్ షాప్ నిర్వాహకులు నిబంధనలు గాలికి వదిలేసి ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు విక్రయిస్తున్నారు. అందుకు ఔషధ నియంత్రణ డ్రగ్ కంట్రోలర్ అధికారులు అండగా నిలుస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మామూళ్లకు అలవాటు పడిన అధికారులు కొందరు మెడికల్ దందాలను పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

### ఫార్మసిస్టులు లేకుండానే

పట్టణం, పల్లె అనే బేధం లేకుండా ఎటు చూసినా మెడికల్ షాప్ లు కనిపిస్తుంటాయి. వాస్తవానికి డి ఫార్మసీ, బి ఫార్మసీ ఎం ఫార్మసీ చేసిన వారు మెడికల్ షాపులు, ఏజెన్సీలు పెట్టుకోవడానికి అవకాశం ఉంటుంది. అయితే వీరిలో చాలా మందికి షాపులు నిర్వహించే ఆర్థిక స్తోమత లేకపోవడంతో సర్టిఫికెట్లు ఇతరులకు లీజుకు ఇస్తుంటారు. ప్రస్తుతం ఉన్న షాపుల్లో దాదాపు అద్దె సర్టిఫికెట్లతోనే నడుస్తున్నాయి .దీంతో ఫార్మసిస్టులు ఎక్కడో ఉంటారు. కానీ ఇక్కడ మరొకరు వ్యాపారం సాగిస్తూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఇష్టారాజ్యంగా మందులు విక్రయిస్తున్నారు. కొందరికి అవగాహన లేక వారు ఇచ్చిన మందులతో అనారోగ్యం పాలై వారు లేక పోలేరు.

### అంతా వారే చూసుకుంటారు

మెడికల్ షాప్ పెట్టాలన్నా, లైసెన్స్ రెన్యువల్ చేయాలన్నా అంత డ్రగ్ కంట్రోల్ అధికారులే చూసుకుంటారని టాక్ నడుస్తుంది. అయితే ఒక పనికి ఒక్క రేటు వసూలు చేస్తుంటారని, అది ముట్ట చెబితే పనులు క్షణాల్లో అయిపోతాయి అనే వాదనలు ఉన్నాయి. ఇలా మామూళ్ళ మత్తులో మరుగుతున్న అధికారులు క్షేత్రస్థాయిలో మెడికల్ షాపుల్లో తనిఖీలు చేపట్టడం లేదని చర్చ జరుగుతుంది. ఎవరైనా ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యపు సమాధానం తో వినియోగదారుల పట్ల చులకనగా మాట్లాడుతున్నారని పలువురు చెప్తున్నారు. ఫలితంగా మెడికల్ షాప్ లో నిర్వాహకులు నిర్వహిస్తున్నారు అని తెలిసింది. కామారెడ్డి జిల్లా డ్రగ్ కంట్రోలర్ అధికారి రాజారెడ్డి కొంత కఠినంగా నిబంధనలు అమలు చేస్తున్నప్పటికీ, కొందరు మెడికల్ షాప్ యజమానులు ఆయనను పక్కదోవ పట్టిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ప్రత్యేకంగా కొన్ని మందుల షాపులలో అనుమతి లేని నిద్ర మాత్రలు కూడా విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనిపై డ్రగ్ ఇన్స్పెక్టర్ కఠినంగా వ్యవహరిస్తున్నప్పటికీ దొంగసాటుగా మెడికల్ యాజమాన్యాల అండతో మెడికల్ షాపులు నిర్వహిస్తున్న వారు ఈ మందులను అమ్ముతున్నారని సమాచారం. ఎట్టకేలకు డ్రగ్ ఇన్స్పెక్టర్ వారిపై ఉక్కు పాదం మోపాలని పలువురు ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## ఉద్యోగ మేళాలు ఎంతో దోహదపడతాయి :

### నోడల్ అధికారి

కామారెడ్డి అర్బన్, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్



గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉద్యోగ మేళాలు ఎంతో దోహదపడతాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్సీఎల్ టెక్ బీ సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈ మేళాకు 70 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో ఆరుగురిని వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు చెప్పారు.

## ఈదురు గాలులకు రోడ్డుకు అడ్డంగా కూలిన చెట్టు

### తొలగించాలని కాలనీవాసుల విజ్ఞప్తి

రాజంపేట, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణ పరిధిలోని చెట్టు ఈదురు గాలులకు రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. ప్రధాన రోడ్డు నుండి పాఠశాల వెనక నుండి వెళ్లాలంటే కాలనీ వాసుల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ పాలక వర్గం రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



## విద్యార్థులు ఉన్నత విద్యతో మంచి ఫలితాలు సాధించాలి

బిక్కనూర్, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్

విద్యార్థులు ఉన్నత విద్యతో మంచి ఫలితాలు సాధించాలని, మండలంలోని సిద్ది రామేశ్వర్ నగర్ గ్రామ శివారులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం స్థానిక గురుకుల జూనియర్ కళాశాల ఆవరణలో కళాశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి, ఐఐటి, జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. గురుకుల కళాశాల నుండి ప్రతి సంవత్సరం విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత చదువులు చదువుతున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సమస్యలను వెంటనే పరిష్కరించాలి: మున్సిపల్ చైర్ పర్సన్

కామారెడ్డి అర్బన్, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్

శనివారం రోజున కామారెడ్డి పట్టణంలోని పలు కాలనీలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ ఆదేశించారు. పట్టణంలోని కల్కి నగర్తో పాటు పలు కాలనీలలో ఆమె పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కాలనీవాసులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మాట్లాడుతూ.. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.



# నేరాలపై అవగాహన సదస్సు.

**ఎడపల్లి, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్**

ఎడపల్లి మండలం దుబ్బ తండ గ్రామంలో సిపి కల్మేశ్వర్ ఆదేశాల మేరకు ఎడపల్లి పోలీసుల ఆధ్వర్యంలో శనివారం కళాబృందం ఏర్పాటు చేసి ఆటలు పాటలు తో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎడపల్లి పోలీసులు మాట్లాడుతూ యువకులు గుట్కా, మట్కా, మత్తు వంటి వాటికి లోను కావద్దని, ఎవరి జీవితం చక్కని అవ కాశం ఉందని అన్నారు. పర్సనల్ ఫోన్ నెంబర్స్, ఓటీపీ నెంబర్స్ ఇతరులకు చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి, దుబ్బతాండ మాజీ సర్పంచ్ దశరథ్, గ్రామస్తులు తదితరులు, పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాల బస్సులను తనిఖీ చేసిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బిక్షపతి

**ఎల్లారెడ్డి, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్.**

బ్రిలియంట్ హై స్కూల్, కృష్ణవేణి హై స్కూల్, జీవధాన్ హై స్కూల్, రేణుక హై స్కూల్ బస్సులను శనివారం ఉదయం మోటారు వాహనాల ఇన్స్ పెక్టర్ బిక్ష పతి సిబ్బంది తో తనిఖీ నిర్వహించారు. అనంతరం, ఆయన మాట్లాడుతూ., స్కూళ్లలో నడిపే వాహనాలకు ఫిట్నెస్, పర్మిట్, టాక్స్ అలాగే వాహనాలు నడిపే డ్రైవర్ల వద్ద లైసెన్స్ తో పాటు బస్సుకు, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు ఉంచాలని ప్రైవేట్ స్కూల్ యజమాన్యానికి తెలిపారు. టాక్స్ పర్మిట్, ఫిట్నెస్ లేని బస్సులను నడిపించే స్కూల్ యాజమాన్యాలపై చట్టపైన చర్యలు తీసుకుంటామని కేసును నమోదు చేసి వాహనాలను జప్తు చేసుకుంటామని అన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు మహిపాల్ యాదవ్

**సదాశివనగర్, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్**

ప్రైవేటు పాఠశాలలో కన్నా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులకు ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తుందని ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు మహిపాల్ యాదవ్ అన్నారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం ధర్మారావుపేట గ్రామంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఏ ఏ పీ సి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ ఎన్ ప్రమీల, ఎంఈఓ యోసేఫ్, ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు నోట్ బుక్కులు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాం మరియు మధ్యాహ్న భోజనం, క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు, విశాలమైన తరగతి గదులు ఒక్క ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటాయని, ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రైతులు ఓటీఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## ఉమ్మడి జిల్లా జనరల్ మేనేజర్ సూర్యప్రకాశ్



**లింగంపేట్, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్**

సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వినియోగదారులు రైతులు ఓటీఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి జిల్లా సహకార బ్యాంకు జనరల్ మేనేజర్ సూర్య ప్రకాష్ తెలిపారు. ఆయన శనివారం లింగంపేట్ మండల కేంద్రంలోని సహకార బ్యాంకులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు రాష్ట్రంలోని ఏ జిల్లాలో లేని విధంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఓటీఎస్ విధానం గత రెండు సంవత్సరాలుగా కోనసాగిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఓటీఎస్ పథకం ఈ నెల 30 వ తేదిన ముగుస్తుందని అన్నారు.జిల్లాలో 230 కోట్ల రూపాయలు బకాయిలు ఉండగా వంద కోట్ల రూపాయలు వసూలు చేసామన్నారు.ఇంకా 130 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నట్లు పేర్కొన్నారు.ఉమ్మడి జిల్లాలోనే అత్యధికంగా లింగంపేట మండలంలో 14 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని చెప్పారు.రైతులు తీసుకున్న రుణాల వసూలు కోసం నిబంధనల ప్రకారం వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. పోల్కంపేట గ్రామానికి చెందిన రైతు రాజశేఖర్ రెడ్డి 2010 సంవత్సరంలో రుణం పొందిరని రుణం తీసుకున్న నాటి నుండి నేటి వరకు రుణం పూర్తి స్థాయిలో చెల్లించలేదన్నారు. రాష్ట్ర సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం సదరు రైతు వ్యవసాయ భూమిలో ఫ్లెక్సి ఏర్పాటు చేసినట్లు వివరించారు. సదరు రైతుకు ఓటీఎస్ పథకంలో 1.70 లక్షల రూపాయలు మాఫీ వర్తిస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా వ్యవసాయ రుణాలు మాత్రమే మాఫీ అవుతాయిన వెల్లడించారు. దీర్ఘకాలిక రుణాలు పూర్తి స్థాయిలో చెల్లించాల్సి ఉంటుందన్నారు.దీర్ఘ కాలిక రుణాలపై మాఫీ వర్తించదని స్పష్టం చేశారు. డీజీఎం శ్రీనివాస్, ఏజీఎంలు యాదగిరి, నాగరాజు, రికవరి ఏజీఎం భూపాల్ రెడ్డి, స్థానిక బ్యాంకు మేనేజర్ కుమార స్వామి బ్యాంకు సిబ్బంది ఉన్నారు.

# అధ్వానంగా మురికి కాలువలు. పేరకు పోతున్న చెత్త.

## పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు.

**ఎడపల్లి, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్**

ఎడపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ పాలన అస్తవ్యస్తంగా మారింది.స్థానికంగా సమస్యలు ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అనే చందంగా మారాయి. గ్రామంలోని 6 వార్డులో మురికి కాలువల్లో చెత్త పేరుకు పోయి దుర్భంధం వ్యాపిస్తుందని కాలని ప్రజలు తెలిపారు. అలాగే డ్రైనేజీలు శుభ్రం చేయలేకపోవడం వల్ల మురుకు నీరు నిలిచిపోయి వాసన వస్తుందని మరియు దోమలు ఈగలు వ్యాప్తి చెందుతున్నాయని వార్డు ప్రజలు తెలిపారు. గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అలాగే నయాబాదులో డ్రైనేజీల సమస్య అధ్వానంగా మారింది. సరైన మురికి కాలువలు లేక, మురుకి నీరు పారాటం లేక నీరు నిలిచిపోయి దోమలు పెరిగి పోతున్నాయని కాలనీ ప్రజలు తెలిపారు. కావున అధికారులు దృష్టి పెట్టి సమస్యలు పరిష్కరించాలని కాలనీ ప్రజలు అధికారులను కోరుతున్నారు.



# రాజుల కుంట ,నాగన్న కుంటలను జాయింట్ సర్వే చెయ్యాలని

## ఆర్డీవో, ఇరిగేషన్ అధికారులకు వినతి పత్రాన్ని అందించిన ఆయకట్టు రైతులు..!



**ఎల్లారెడ్డి, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్**

ఎల్లారెడ్డి మండల కేంద్రం లో కబ్జా కు గురి ఐన రాజుల కుంట, నాగన్న కుంటలను రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులతో జాయింట్ సర్వే నిర్వహించి, కబ్జా కు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, కుంటలను కాపాడి ఆయా కట్ట రైతులకు న్యాయం చేయాలని, ఆర్డీవో మన్నె ప్రభాకర్ కు రైతులు శని వారం వినతి పత్రాన్ని అందించారు. అనంతరం నాగన్న కుంట, రాజుల కుంటలకు సంబంధించిన ప్రతులను ఎల్లారెడ్డి తహశీల్దార్ మహేందర్ కు మరియు ఇరిగేషన్ శాఖ, పోలీసు శాఖ అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో రైతులు, విద్య రవి కుమార్, పుజరి రాములు,ఉరటి బాబు, సల్ల రాములు, సల్ల రామ్ చెందర్, ఆకుల శ్రీనివాస్ , కుర్మా సాయిలు, కటికే గాంధీ, వెంక టేశం, పూజారి శ్రీను, తదితర రైతులు పాల్గొ న్నారు.





## నూతన చట్టాలను ఆరంభించి నేరస్తులకు శిక్ష పడేటట్లు చూడాలి

### జిల్లా అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి





**కామారెడ్డి బ్యూరో, జూన్ 15 సూర్య మేజర్ న్యూస్:**

నూతన చట్టాలను అవలంబించి నేరస్తులకు శిక్ష పడేటట్లు చూడాలని జిల్లా అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన నేల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 2024 జూలై నుండి నూతన భారతీయ చట్టాల గురించి, న్యాయ సలహాలను డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసీక్యూటర్ లక్ష్మీనరసయ్య తెలిపారు. తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసుక్యూషన్ వైస్ జయంతి ఆదేశాల మీద అవగాహన కల్పించారు. జిల్లాలోని కోర్టులో విధులు నిర్వహిస్తున్న పబ్లిక్ ప్రెస్ కూటర్లతో కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కొత్త చట్టాలు భారతీయ న్యాయ సన్నిహిత భారతీయ నాగరికత సురక్ష సన్నిహిత భారత్ అది అధినయం 2023 ఐపిసి, సిఆర్పిసి ఐఏ లో కీలక మార్పులు ఇకపై ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్ కు అధిక ప్రాముఖ్యత ప్రతి యొక్క పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోలీస్ అధికారులు కొత్త చట్టాల గురించి దీప్తి డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వివరించారు. ప్రతి పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన విధులను శ్రద్ధతో నిర్వహించి నూతన చట్టాలను అవలంబించి నేరస్తులకు శిక్ష పడేటట్లు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బోసారపు రాజేష్ గౌడ్ అశోక్ శివరాం మంద రమేష్ నిమ్మ దామోదర్ రెడ్డి రాజేశ్వరి సత్యనారాయణ జిల్లాలోని ఇన్స్పెక్టర్ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా నూతన కలెక్టర్ గా ఆశీష్ సంగ్వాన్ నియామకం



**కామారెడ్డి బ్యూరో, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ గా 2016 బ్యాచ్ కు చెందిన ఆశిష్ సంగ్వాన్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీచేశారు. ఇక్కడ పనిచేస్తున్న జితేష్ వి పాటిల్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా బదిలీ చేశారు. ప్రస్తుతం నిర్మల్ జిల్లా కలెక్టర్ పనిచేస్తున్న సంగ్వాన్ స్వస్థలం హర్యానా రాష్ట్రంలోని భివాని. అమెరికా లోని జార్జియా టెక్ యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ లో మాస్టర్ డిగ్రీ చేసిన అనంతరం 2015 లో జరిగిన సివిల్ సర్వీసెస్ పరీక్షలో 12 వ రాంక్ సాధించారు. అక్టోబర్ 2023 నుండి నిర్మల్ కలెక్టర్ గా పనిచేస్తున్న సంగ్వాన్ ను కామారెడ్డి జిల్లా కలెక్టర్ గా నియమించారు. వీరి భార్య కూడా 2016 బ్యాచ్ కు చెందిన ఐ.ఏ.ఎస్. అధికారి క్రాంతి వల్లూరు. ప్రస్తుతం వీరు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా పనిచేస్తున్నారు.

## ఎస్ ఎస్ సి వాసవి గృహాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

### జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారిని రజిత

**కామారెడ్డి, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్**

2024 – 25 విద్యా సంవత్సరంలో జిల్లాలోని ఎస్సీ వసతి గృహాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారిని రజిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటి నుంచి పదవ తరగతి ప్రీ మెట్రిక్ ఇంటర్ నుంచి పీజీ బీఎడ్ వరకు పోస్ట్ మెట్రిక్ తరగతులలో ప్రవేశాలకై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. వసతి గృహంలో ప్రవేశాల ప్రవేశానికి విద్యార్థుల స్వగ్రామం ఐదు కిలోమీటర్లు పైబడి దూరం ఉన్నవారికి అవకాశం కల్పిస్తామన్నారు. అర్హత ఉండి వసతి గృహాల్లో ప్రవేశానికి ఆసక్తి గల విద్యార్థిలు తమ పాఠశాల కళాశాల దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారి నుంచి దరఖాస్తు ఫారాలు పొంది వాటితో బోనఫైడ్ కుల ,ఆదాయ ,ఆధార్ కార్డు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరిచి నెల 30లోగా సమర్పించాలని సూచించారు. వసతి గృహ సౌకర్యాలు ఇతర వివరాలకు వసతి గృహ సంక్షేమ అధికారిని సంప్రదించాలని ఆమె కోరారు.

## పార్లమెంట్ ఎన్నికల ఎఫెక్ట్...

### నామినేటెడ్ పోస్టులపై నాయకుల మౌనం

**బిక్కనూర్, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతుంది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ ప్రభుత్వ సలహాదారుడిగా నియమించడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జోష్ పెరిగింది. గత పది సంవత్సరాలుగా పార్టీని వదలకుండా ఉన్న సీనియర్ నాయకులు నామినేటెడ్ పోస్టులపై ఎన్నో ఆశలు పెటుకున్నారు. ముఖ్యంగా సి డి సి చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, కామారెడ్డి, బిక్కనూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గాలు, నియోజకవర్గంలో ఉన్న ఆలయాల కమిటీ పాలకవర్గాలతో పాటు వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లపై షబ్బీర్ అలీ అనుచరులు తమకే వస్తాయని నమ్మకంతో ఉన్నారు.



కానీ ఇంతలోనే పార్లమెంట్ ఎన్నికలు రావడంతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ నాయకులకు సూచించడంతో అందుకు తగ్గట్టుగానే నియోజకవర్గంలోని బిఆర్ఎస్, బిజెపి పార్టీల ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేర్పించారు. దాదాపు నియోజకవర్గంలో ఎంపీపీ లను, ఎంపీటీసీలను, సొసైటీ చైర్మన్ లను, తాజా మాజీ సర్పంచులను, గతంలో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారినందర్నీ కాంగ్రెస్ పార్టీలో చేర్పించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ గెలుపొందినప్పటికీ, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి 30 వేల మెజార్టీ వస్తుందని చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ఫలితాల తర్వాత బిజెపి అభ్యర్థికి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో మెజార్టీ రావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంగుతిన్నారు. నియోజకవర్గంలో దాదాపు 18 వేల మెజార్టీని బిజెపి అభ్యర్థి సొంతం చేసుకోవడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు మింగుడు పడడం లేదు. ఎన్నికల ప్రక్రియ ముగిసింది కానీ నామినేటెడ్ పదవులు ఆశించిన వారు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీని కలిసేందుకే జంకుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులను కాదని ఇష్టానుసారం ప్రజలలో వ్యతిరేకత ఉన్న నాయకులను చేర్చుకోవడంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ జెండా మోసిన కార్యకర్తలు స్థానిక నాయకుల చేరికపై



ఆగ్రహంతో పార్లమెంట్ ఎన్నికలలో సహకరించలేదని ఎన్నికల ఫలితాలలో వెల్లడయింది. బిజెపి పార్టీ అసెంబ్లీ ఎన్నికల కంటే ఓట్ల శాతాన్ని పెంచుకోగా, కాంగ్రెస్ పార్టీ మాత్రం పెద్ద ఎత్తున పార్టీలోకి వలసలను ప్రోత్సహించిన నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీని మరోసారి తిరస్కరించారు. దీంతో నామినేటెడ్ పదవులపై ఆశలు పెంచుకున్న వారు నోరు మెదపడం లేదు. ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ ఎప్పుడు కరుణిస్తాడొ అని పార్టీ నాయకులు చూస్తున్నారు.

## సీజనల్ వ్యాధుల పై అవగాహన కార్యక్రమం

**రుద్రూర్, జూన్ 15, సూర్య మేజర్ న్యూస్**

మలేరియా మాస ఉత్సవాలలో భాగంగా శనివారం రుద్రూర్ మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయం, గంగాపుత్ర సంఘంలో దోమలు వాటి ధ్వరా వచ్చే ఐదు రకాల వ్యాధులైన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వ్యాపు వ్యాధులు లక్షణాలు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై మలేరియా నోడల్ ఆఫీసర్ రాజేందర్ అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం



ఫ్రై డే ని డ్రై డే గా కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు రవి, సుమతి, ఆరోగ్య, ఆశా కార్య కర్తలు గౌరీ, శిరీష, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.